





RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 327 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 15-03 -2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


# శబరిమలలో మహిళలకు ప్రవేశం

## యూ టర్న్ తీసుకున్న కేరళం ప్రభుత్వం

- 50 ఏళ్ల లోపు వారికి అనుమతి కుదరదు
- సుప్రీంకు నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం



**తిరువనంతపురం,**
50 ఏళ్లలోపు మహిళల్ని శబరిమల ఆలయంలోకి అనుమతించే అంశంపై కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై 10 నుంచి 50 ఏళ్లలోపు మహిళల్ని ఆలయంలోకి అనుమతించకూడదని నిర్ణయించింది. ఈ మేరకు కేరళం సీఎం పినరయి విజయన్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శుక్రవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో దీనిపై ఆమోదం లభించింది. ఈ విషయాన్ని ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. భక్తుల మనోభావాలు, ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాల్ని దృష్టిలో ఉంచుకుని, వాటిని కాపాడాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

-మిగతా 2 లో





# అమెరికాలో వీసా మోసాలు

- 11మంది భారతీయుల అరెస్ట్
- నేరం రుజువైతే జైలుశిక్ష తప్పదు

**వాషింగ్టన్**
అమెరికాలో కొందరు భారతీయులు అక్రమంగా నివసించేందుకు చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) ఛేదించింది. వీసా మోసానికి కుట్ర పన్నారనే ఆరోపణలపై నాలుగు రాష్ట్రాల్లో చేపట్టిన ఆపరేషన్‌లో 11 మందిని అరెస్ట్ చేసింది. సదరు వ్యక్తులు నేర బాధితులుగా డ్రామాలాడి, ఇమ్మిగ్రేషన్ పొందేందుకు సాయుధ దోపిడీలకు పాల్పడ్డారని ఎఫ్‌బీఐ ఆరోపించింది. ఎఫ్‌బీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ముఠా ప్రణాళికలో భాగంగా మసాచుసెట్స్ రాష్ట్రంలోని లిక్కర్ షాప్‌లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కన్వీనియెన్స్ స్టోర్లలో నకిలీ దోపిడీలు జరుగుతాయి. ఈ డ్రామాలో ఓ వ్యక్తి ఆయుధంతో షాపులోకి ప్రవేశించి అక్కడి గుమాస్తాను బెదిరించి నగదుతో ఉడాయించగా.. ఇదంతా సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అవుతుంది. ఈ విషయం కాస్త ఆలస్యంగా పోలీసులకు తెలుస్తుంది. ఆ తర్వాత దొంగ దొరక్కుండా జాగ్రత్తపడతాడు. స్టోర్‌లో దోపిడీ నిర్వహించేందుకు యజమాని, అలాగే బాధితుడిగా నటించినందుకు గుమాస్తాకు డబ్బులు చెల్లిస్తారు. ఈ డ్రామా అంతా పూర్తయ్యాక తామే ఈ దోపిడీ చేశామని పోలీసులకు సమాచారమిచ్చి.. ఆ సాక్ష్యాలతో 'యు' నాన్ ఇమిగ్రెంట్ వీసాకు దరఖాస్తు చేసుకుంటుంటారు. అయితే.. మొత్తం వ్యవహారాన్ని రాంభాయ్ పటేల్ అనే

-మిగతా 2 లో

# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

## కేవలం కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కొంత కొరత

- సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత
- అవసరంగ లేకున్నా ముందస్తుగా గ్యాస్ బుక్ చేసుకోవద్దు
- కావాలని గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక
- ప్రజలు సంయమనంతో ఉండాలని సూచన
- ఎల్పీజి డిస్ట్రిబ్యూటర్స్‌తో మంత్రి ఉత్తమ్ సమీక్ష

**హైదరాబాద్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గృహ అవసరాలకు వాడే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, కేవలం కమర్షియల్ సిలిండర్ల విషయంలోనే కొంత కొరత ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ , ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గృహ వినియోగదారులకు

-మిగతా 2 లో






# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

- కరీంనగర్ మహాలశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు
- స్థానిక కార్పోరేటర్లతో కలసి పదివేలమంది నడక
- రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి
- కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ

**కరీంనగర్,మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు. కరీంనగర్ మేయర్ పీఠం భాజపా కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10 వేల మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు.

-మిగతా 2 లో



# పెట్రోల్, డీజిల్‌లకు కొరత లేదు

- బాటిళ్లలో వాటిని సరఫరా చేస్తే కఠిన చర్యలు
- తమిళనాడు ఘటనలో డీలర్‌షి రద్దు చేసిన కేంద్రం
- ఇంధన సరఫరాలపై పెట్రోలియం శాఖ కీలక ఆదేశాలు జారీ

**న్యూఢిల్లీ,**
పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుందంటూ జరుగుతున్న ప్రచారానికి తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ముందు జాగ్రత్తగా పెట్రోల్ , డీజిల్ ను.. సీసాలు, డబ్బాలు లాంటి విడి పాత్రలలో నిల్వ చేసుకోవడంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన జారీచేసింది. అదే సమయంలో దేశవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. ఇటీవల తమిళనాడులోని ఒక రిటైల్ అవుట్‌లెట్‌లో వినియోగదారుడికి లూజ్ కంటైనర్‌లో పెట్రోల్ పోసిన విషయం తమ దృష్టికి వచ్చిందని పెట్రోలియం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది భద్రతా నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని, అందుకే ఆ పెట్రోల్ బంక్ లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేసి,

-మిగతా 2 లో

# గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్

- దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి
- యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు
- అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

**గౌహతి,**
మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు.

-మిగతా 2 లో




# మొజ్తబా ఆచూకీ చెబితే... 10మిలియన్ డాలర్లు

- రివార్డ్ ఫర్ జస్టిస్ ప్రకటించిన అమెరికా

**వాషింగ్టన్,**
ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎవరు పగ్గాలు చేపట్టినా తమ తదుపరి టార్గెట్ అయనే అవుతారని ఇంతకుముందే ప్రకటించిన అమెరికా ఆ దిశగా మరో ముందడుగు వేసింది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆచూకీ కానీ, ఆయనకు సంబంధించిన కీలక సమాచారం కానీ అందించిన వారికి భారీ రివార్డు ప్రకటించింది. ఆచూకీ ఇచ్చిన వారికి 10 మిలియన్ డాలర్లు అంటే రూ.92 కోట్లు నజరానా ఇస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది. 'రివార్డ్ ఫర్ జస్టిస్' కార్యక్రమం క్రింద ఈ బౌంటీ ఇస్తామని తెలిపింది. అమెరికా విదేశాంగ నిర్వహించే ఒక ముఖ్యమైన ఉగ్రవాద నిరోధక కార్యక్రమమే

-మిగతా 2 లో



# శ్రీశైలంలో గవర్నర్ శుక్లా దంపతలు పూజలు



- రుద్రాభిషేకం, కుంకుమార్చనలో పాల్గొన్న గవర్నర్
- కన్నడ భక్తుల రాకతో కిటకిటలాడుతున్న క్షేత్రం

**శ్రీశైలంమార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను శనివారం తెల్లవారు జామున తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్‌శుక్లా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఈవో ఎం.శ్రీనివాసరావు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గవర్నర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గవర్నర్ దంపతులకు దేవస్థానం అర్చకులు, పండితులు వేదాశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

-మిగతా 2 లో

# ఆయిల్ పామ్‌కు ఉజ్వాల భవిష్యత్

- రైతులు దండిగా ఆయిల్ పామ్ సాగు చేయాలి
- నర్మెట్ల ఆయిల్ పామ్ సందర్శించిన మంత్రులు
- 22న సీఎం చేతుల మీదుగా ప్రారంభిస్తున్నాం
- వెల్లడించిన తుమ్మల నాగేశ్వర రావు

**సిద్దిపేట,మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్నీ అందిస్తున్నామని తెలిపారు. తాను మంత్రిగా వచ్చిన సమయానికి ఆయిల్ పామ్ టన్ను రూ.12వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.20 వేలకు పైగా పెంచామని చెప్పారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సందర్శించారు.

-మిగతా 2 లో



# తెలంగాణలో గ్యాస్ కొరత లేదు

మొదటి తరువాయి

గ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత మాత్రమే ఉందని చెప్పారు. అయినా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అవసరంగ లేకున్నా ముందస్తుగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని ఉత్తమ్ సూచించారు. కావాలని గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్పీజీ ఆయిల్ సరఫరా సంస్థలతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్..' ప్రస్తుత పరిస్థితులపై నిన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాం. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ లు ఉన్నారు. 1.3 కోట్ల డొమాస్టిక్ కన్జుమర్స్ ఉన్నారు. 7.5 లక్షల కమర్షియల్ కన్జుమర్స్ ఉన్నారు. నెలకు యావరేజ్ 60 లక్షల సిలిండర్లు డొమెస్టిక్ వాడుతున్నారు. కమర్షియల్ సిలిండర్ విషయంలోనే కొరత ఏర్పడుతోంది. డొమస్టిక్ కన్జుమర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఎలాంటి కొరత లేదు. ఆందోళనతో ముందస్తుగా అవసరం లేకున్నా గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. గృహ అవసర సిలిండర్లకు కొరత లేదు. కమర్షియల్ సిలిండర్లను కేంద్రం 20 శాతం సప్లై చేస్తోందన్నారు. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రానికి లేఖ రాశాం. ప్రతి రోజు 2.15 లక్షల ఎల్పీజీ డొమాస్టిక్ సిలిండర్లు సప్లై చేస్తారు. నిన్న మొన్న 2.3 లక్షలు సప్లై చేశారు. కమర్షియల్ సిలిండర్లు రోజుకు 23 వేలు సప్లై చేసే వాళ్లు. కానీ ప్రస్తుతం 6200 సిలిండర్లు మాత్రమే ఇస్తున్నారు. స్కూల్స్, కాలేజెస్,



సెంటర్, స్టేట్ గవర్నమెంట్ సంస్థలకు కమర్షియల్ సిలిండర్లు విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నాం. సివిల్ సప్లై భవన్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని. ఎవరైన కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించినా..బ్లాక్ మార్కెట్ చేసినా హెల్ప్ లైన్ 180042500344 కు కాల్ చేయొచ్చని' మంత్రి ఉత్తమ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.3 కోట్ల మంది యాక్టివ్ గృహ వినియోగదారులు ఉన్నారని, వారికి సరిపడా సిలిండర్లను ఆయిల్ కంపెనీలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. గతంలో రోజుకు సగటున 2.15 లక్షల సిలిండర్లు సరఫరా అయ్యేవని, ప్రస్తుత డిమాండ్‌ను బట్టి దానిని 2.3 లక్షలకు పెంచినట్లు ఆయన వెల్లడించారు. గ్యాస్ కొరత ఉందన్న ఆందోళనతో వినియోగదారులు అనవసరంగా ఓవర్ బుకింగ్ చేసి సిస్టమ్‌ను ఓవర్‌లోడ్ చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలు వాడే 19 కేజీల కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం తగ్గుదల ఉన్న మాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కొత్త మార్గదర్శకాల వల్ల గతంలో ఉన్న సరఫరాలో కేవలం 20 శాతం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉందని ఆయన వివరించారు. గతంలో రోజుకు 23,000 కమర్షియల్ సిలిండర్లు సరఫరా అయ్యే చోట, ఇప్పుడు కేవలం 6,200 మాత్రమే వస్తున్నాయని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గ్యాస్ పంపిణీ సక్రమంగా జరిగేలా చూడటంతో పాటు, అక్రమ నిల్వలను అరికట్టేందుకు రాష్ట్ర , జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. గృహ అవసరాల సిలిండర్లు పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మొత్తానికి, సామాన్యుడి వంటింట్లో మంట ఆరిపోకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని ఆయన భరోసా ఇచ్చారు.

# శబరిమలలో మహిళలకు ప్రవేశం

మొదటి తరువాయి

అయితే, త్వరలోనే కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాజకీయ కోణంలోనే ఎల్డీఎఫ్ (లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్) ఈ నిర్ణయం తీసుకుందని రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. శబరిమల ఆలయంలోకి వయసుతో సంబంధం లేకుండా మహిళలకు ప్రవేశం కల్పించాలని కొన్నేళ్లక్రితం ఆందోళనలు చెలరేగాయి. అయితే, ఈ నిర్ణయాన్ని శబరిమల ఆలయ యాజమాన్య బాధ్యతలు చూసే ట్రావెన్‌కోర్ దేవస్తాన బోర్డు వ్యతిరేకించింది. ఎప్పటినుంచో ఉన్న సంప్రదాయం ప్రకారం.. మహిళలకు మెనుస్ట్రువల్ సైకిల్ ఉండే పదేళ్ల వయసు నుంచి 50 ఏళ్ల వయసు మహిళల్ని ఆలయంలోకి అనుమతించబోమని తెలిపింది. ఈ నిర్ణయాన్ని 2018లో ప్రభుత్వం వ్యతిరేకించింది. అన్ని వయసుల వారికి ఆలయ ప్రవేశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారం అందరు మహిళలు ఆలయంలోకి వెళ్లొచ్చని తెలిపింది.

అయితే, ఇప్పుడు ఈ నిర్ణయాన్ని ఎల్డీఎఫ్ ప్రభుత్వం వెనక్కు తీసుకుంది. పాత సంప్రదాయాల ప్రకారమే 50 ఏళ్లలోపు మహిళల ప్రవేశంపై నిషేధం విధిస్తామని కోర్టుకు తెలిపింది. ఈ అంశంలో ప్రభుత్వ నిర్ణయం ఏంటో చెప్పేందుకు తుది గడువు కావడంతో తాజా నిర్ణయాన్ని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఈ అంశంపై వచ్చే నెల 7 నుంచి సుప్రీంకోర్టులో వాదనలు జరగనున్నాయి. మరోవైపు ప్రభుత్వం యూటర్న్ తీసుకోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. ఇంతకాలం ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడిన వారిపై నమోదైన కేసుల సంగతేంటని ప్రశ్నిస్తున్నాయి. ఈ నిరసనలకు సంబంధించి నమోదైన కేసుల్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.

# అమెరికాలో వీసా మోసాలు

మొదటి తరువాయి

వ్యక్తి నడిపిస్తున్నారని తెలుస్తోంది. ఇలా వీసాలు పొందేందుకు బాధితులుగా నటించేవారు అతడికి భారీగా డబ్బులిస్తారని సమాచారం. అతడే ఈ ప్లాన్‌ను అమలు చేస్తుంటాడు. కాగా.. రాంభాయ్ పటేల్, అతడి డ్రైవర్‌ను అధికారులు ఇప్పటికే పట్టుకున్నారు. ప్రస్తుతం అరెస్టయిన వారిలో జితేంద్ర కుమార్ పటేల్, మహేశ్ కుమార్ పటేల్, సంజయ్ కుమార్ పటేల్, అమితాబెన్ పటేల్, సంగీతాబెన్ పటేల్, మితుల్ పటేల్, రమేష్‌భాయ్ పటేల్, రోనక్ కుమార్ పటేల్, సోనాల్ పటేల్, మింకేశ్ పటేల్ ఉన్నారు. వీరిని బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టులో హాజరుపరచనున్నట్టు తెలుస్తోంది. వీసా మోసానికి పాల్పడినట్టుగా నేరం రుజువైతే.. మూడేళ్ల జైలు శిక్ష, 2.50 లక్షల డాలర్లు భారత కరెన్సీలో సుమారు రూ.2.10 కోట్లు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది.

# బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

మొదటి తరువాయి

కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పది వేలమంది పాల్గొనేలా ఎ÷–లాన్ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్‌లో విజయం సాధించామని పేర్కొన్నారు. మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు ఈ పాదయాత్ర చేస్తున్నామని బండి సంజయ్ వివరించారు. పదోతరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమ ఎన్డీయే కూటమి మిత్రుడేనని తెలిపారు. కొండగట్టు అభివృద్ధికి టీటీడీ



నిధులను పవన్ కల్యాణ్ కేటాయించారని ప్రస్తావించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొండగట్టు అభివృద్ధిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రసాదం స్కీమ్ కింద కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హయాంలో చెప్పారని.. కానీ చర్యలు మాత్రం చేపట్టలేదని ఆగ్రహించారు. ఎంఐఎంను తాము భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 'సర్వేజన సుఖీనోభవంతు మా నినాదం' అని చెప్పుకొచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణుల మీద మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి అని ఆరోపించారు. హిందువుల గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్‌లో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మళ్లీ ఎలా గెలిస్తారో చూస్తామని హెచ్చరించారు. తుంగతుర్తిలో ఆయన పతనం ప్రారంభ మైందని ధ్వజమెత్తారు. హిందు దేవుళ్లను మోసం చేసి మరో దేవుడు దగ్గరకు ఆయన ఎలా వెళ్తారని ప్రశ్నించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మీద మత విద్వేషాలను రెచ్చిగొట్టినందుకు కేసు పెట్టాలని ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# పెట్రోల్, డీజిల్‌లకు కొరత లేదు

మొదటి తరువాయి

సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకున్నామని వెల్లడించింది. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నది. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని రిటైల్ అవుట్‌లెట్‌లు, డీలర్లకు కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. ఇంధనాన్ని సరఫరా చేసేటప్పుడు భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. పెట్రోల్ వంటి మండే స్వభావం ఉన్న ఇంధనాన్ని అసురక్షిత పద్ధతుల్లో నిల్వ చేయడంవల్ల తీవ్రమైన అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం సూచించింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. దేశంలో పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదని భరోసా ఇచ్చింది. కంగారు పడి కొనుగోళ్లకు దిగవద్దని ప్రజలకు సూచించింది. సాధారణ కంటెయినర్‌లలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం ప్రమాదకరమని హెచ్చరించింది. ఇక గృహవినియోగ ఎల్‌పీజీ సిలిండర్‌ల విషయంలో నెలకొన్న భయాందోళనలపై ఇటీవల మార్కెటింగ్ ఆయిల్ రి÷నైరీ విభాగం జాయింట్ సెక్రెటరీ కూడా స్పందించారు. ఎల్‌పీజీ డెలివరీల్లో ఎలాంటి ఆటంకాలు లేవని అన్నారు. గ్యాస్ ఉత్పత్తిని భారతీయ రి÷నైరీలు 30 శాతం మేర పెంచాయని అన్నారు. గృహ వినియోగదారులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ జాగ్రత్త తీసుకున్నట్టు తెలిపారు. ఇక కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించిన వ్యవహారాల నిర్వహణను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు బదిలీ చేసింది. కీలక రంగాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సరఫరా జరిగేలా మార్గదర్శకాల రూపకల్పన, అమలు బాధ్యతలను రాష్ట్రాలకు బదిలీ చేసింది.

# ఆయిల్ పామ్‌కు ఉజ్వల భవిష్యత్

మొదటి తరువాయి

ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని సూచించారు. ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదన్నారు. అన్ని విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని చెప్పారు. నర్మెట్టలో త్వరలో రైతు మేళా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ సాగుచేయాలన్నారు. రైతులు క్రాప్ డైవర్షన్ వైపు మారాలని లేకపోతే రైతులకు నష్టం జరుగుతుందన్నారు . సిద్దిపేట జిల్లా నర్మేటట్టలో మార్చి 22న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రి పొన్నంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి తుమ్మల.. 'తెలంగాణకు సిద్దిపేట కేంద్రంగా ఉంటుంది అందుకే ఇక్కడ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మొదలు పెట్టాం. ఇక్కడ రూ. 40 కోట్లతో రిఫైరీ ఆయిల్ యూనిట్ కూడా ప్రారంభిస్తాం. రైతులు పండించిన వేస్టేజ్ గెలలతో విద్యుత్ తయారు చేస్తాం. కేంద్రం వరి ధాన్యం కొనబోమని చెబుతోంది.రబీలో కూడా అత్యధికంగా మనమే వరి పండిస్తున్నాం. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉండటంతో ఎక్కువ సాగు చేస్తున్నారు. నా వరి పొలంలో కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తున్నా. ఇక్కడ ఉన్న బాలకృష్ణ దళిత రైతు ధైర్యంతో ఆయిల్ పామ్



సాగు చేసి లాభాలు పొందుతున్నారు. ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేయాలి... సాగు కావాల్సిన అన్ని సబ్సిడీ ప్రభుత్వం మీకు ఇస్తుంది. నేను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రూ. 12 వేలకు టన్ను ఉంటే... కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే ఇప్పుడు రూ.21 వేలకు టన్ను చేశాం. రైతులను కష్టాల నుంచి తప్పించాలన్న.. గ్రామాలు పచ్చగా ఉండాలన్నా హార్టికల్చర్ క్రాప్స్ వేయాలి. నేను నా సొంత పొలంలో వక్క సాగు చేస్తున్న... ఆయిల్ పామ్ సాగులో ఇంటర్ క్రాప్ పంటలకు కూడా సబ్సిడీ ఇస్తాం. 30 జిల్లాలో పామ్ ఆయిల్ ఎ÷–లాంటేషన్ జరుగుతుంది . రైతులకు ఎలాంటి ఇబ్బంది లేని పంట పామ్ ఆయిల్ . తెలంగాణలోని అన్ని జిల్లాల రైతులను ఇక్కడికి పిలుస్తాం. వారికి కావాల్సిన స్టాల్స్ అన్ని పెడతాం' అని అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ... మధ్య గుజరాత్ వెళ్లినప్పుడు అక్కడ పాల సేకరణ గ్రామీణ స్థాయి నుండి జరుగుతుంది..అక్కడ అమూల్ పాలు దేశ వ్యాప్తంగా వ్యాపించాయి. ఇక్కడ ఆయిల్ పామ్ ఆయిల్ తుమ్మల నాగేశ్వరరావు స్టార్ట్ చేశారు.. ప్రతి జిల్లాలకు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించాలని బావిస్తున్నాం. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ గతంలో ప్రతిపాదనలు జరిగినప్పటికీ 300 కోట్లు కేటాయించి

తుమ్మల నాగేశ్వరరావు పనులు పూర్తి చేయించారు. ఈ ప్రాంత రైతాంగానికి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రాంత రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి..మా ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పంట పండదు అనే అపోహ నుండి తుమ్మల బయటకు తీసుకొచ్చారు. ఇక్కడి రైతులు ఆయిల్ ఫామ్ పై ఆసక్తి చూపుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలనీ ఈ ప్రాంత రైతులను కోరుతున్నా అని పొన్నం అన్నారు.

# గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్

మొదటి తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్–మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైందని విమర్శించారు. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిందని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పుపట్టారు. మోదీని దూషించడం, అబద్దాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభమవుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడినుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుంద న్నారు. ఇటీవల దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశం పైనే దాడికి దిగిందన్నారు. నిరాశతో దుస్తులు చింపుకోవడం తప్ప.. వాళ్లకి మరేమీ మిగల్లేదని ఎద్దేవా చేశారు.

# శ్రీశైలంలో గవర్నర్ శుక్లా దంపతలు పూజలు

మొదటి తరువాయి




ఈవో వారికి స్వామి అమ్మ వార్ల చిత్రపటాలను అందజేశారు. శ్రీశైల క్షేత్ర విశేషాల గ్రంథాన్ని గవర్నర్‌కు ఈవో బహూకరించారు. గవర్నర్‌గా నియమితులు అయ్యాక శుక్లా శుక్రవారం శ్రీశైలం చేరుకున్నారు. వేకువ జామునే ఆయన ఆలయం చేరుకుని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇదిలావుంటే శ్రీశైలంలో భారీగా రద్దీ పెరగింది. వరు సెలవులకు తోడు కన్నడ భక్తుల రాకతో శ్రీశైలం కిటకిట.

## మొజ్తబా ఆచూకీ చెబితే...

# 10మిలియన్ డాలర్లు

మొదటి తరువాయి



'రివార్డ్ ఫర్ జస్టిస్'. ఈ ప్రోగ్రాం కింద అంతర్జాతీయ నేరస్తులు, నెట్‌వర్క్‌ల సమాచారం అందించి, వారిని పట్టుకోవడంలో సహాయపడిన వారికి మిలియన్ డాలర్ల రివార్డు ఇస్తుంటారు. అమెరికన్ల రక్షణ, జాతీయ భద్రత బలోపేతం చేయడమే ఆర్ఎఫ్‌జే లక్ష్యం. కాగా, అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించిన వ్యక్తుల జాబితా మొజ్తాబాతో పాటు ఆయన కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అలీ అస్గర్ హెజాజీ, సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్ అలీ లారీజానీ, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. ఆచూకీ తెలిపిన వారికి రివార్డుతో పాటు వారిని వేరే ప్రాంతానికి తరలించే సదుపాయం కూడా కల్పిస్తామని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకటించింది.

# రాజ్యసభ సభ్యుడిగా నరేందర్ రెడ్డిని అభినందించిన కాంగ్రెస్ నాయకులు

**కరీంనగర్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నూతనంగా రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు నేతృత్వంలో కార్పొరేటర్లు, కాంటెస్ట్ చేసిన అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు నరేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ పటిష్టత, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, రాబోయే స్థానిక ఎన్నికల వ్యూహాలపై చర్చ జరిగింది. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి, మంత్రులతో పాటు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని



పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, రెట్టింపు ఉత్సాహంతో కష్టపడి పని చేయాలని నాయకులకు సూచించారు. రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, కరీంనగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన సేవలను గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేయడం అభినందనీయం అని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంటెస్ట్ చేసిన అభ్యర్థులు, నాయకులు పాల్గొని నరేందర్ రెడ్డికి శాలువాలతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు





**కరీంనగర్ రూరల్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కరీంనగర్ రూరల్ పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నగునూరు గ్రామానికి చెందిన భోదాసు అచ్యుత్ అక్రమంగా వాగు నుండి ఇసుకను తన ట్రాక్టర్లో రవాణా చేస్తుండగా పట్టుకున్నారు. అలాగే దుర్శేడ్ గ్రామానికి చెందిన పుట్ట రాజు తన ట్రాక్టర్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని లారీ అసోసియేషన్ చౌరస్తా వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఈ రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి, నిందితులపై కేసులు నమోదు చేసి కోర్టుకు పంపించారు. అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై షీట్లు తెరిచి, ట్రాక్టర్లను మైనింగ్ శాఖకు అప్పగించి కాన్ఫిస్కేట్ చేస్తామని, కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# పాలమూరు విశ్వవిద్యాలయంలో రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్

**కరీంనగర్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) శాతవాహన యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మెయిన్ గేట్ వద్ద రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ ఈనెల 17, 18 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు విశ్వవిద్యాలయంలో జరిగే రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ సమస్యలపై చర్చలు జరగనున్న ఈ మహాసభలు అభివృద్ధి దిశగా కార్యాచరణ సిద్ధం చేయడానికి ఉపయోగపడతాయని తెలిపారు. బహిరంగ సభకు ప్రముఖ గాయకుడు గోరేటి వెంకన్నతో పాటు ఎస్ఎఫ్ఐ జాతీయ నాయకత్వం హాజరుకాబోతుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వందలాది విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొనబోతున్నారని, ముఖ్యంగా శాతవాహన విశ్వవిద్యాలయంలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర



ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, శాతవాహన విశ్వవిద్యాలయానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. బడ్జెట్ కేవలం పత్రాలకే పరిమితం కాకుండా విద్యార్థుల సంక్షేమానికి ఉపయోగపడేలా ఉండాలని, మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. కరీంనగర్ జిల్లా నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు కన్వెన్షన్‌లో పాల్గొని విజయవంతం చేయడంలో భాగస్వాములు అవుతారని, ఈ మహాసభల స్ఫూర్తితో విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, మహేందర్, కళ్యాణ్, పవన్, సాయి, ఆకాష్, రాకేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# అంజన్న ఆశీర్వాదయాత్రలో పాల్గొన్న 6వ డివిజన్ కార్పొరేటర్



**కరీంనగర్ రూరల్ , మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**

: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా మొక్కు తీర్చుకునేందుకు కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకునేందుకు నిర్వహించిన అంజన్న ఆశీర్వాదయాత్రలో 6వ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేశ్ పాల్గొన్నారు. బొమ్మకల్ రామాలయంలో కొబ్బరికాయ కొట్టి యాత్రను ప్రారంభించిన ఆయన, మహాశక్తి ఆలయం నుండి బయలుదేరిన పాదయాత్రలో బీజేపీ నాయకులు, రైల్వే బోర్డు సభ్యులు పాశం తిరుపతి, అసిరి తిరుపతి, నారాయణ, రామచంద్రం, నేరెళ్ళ శ్రీను, గన్ను సురేష్, కాల్వ శ్రీకాంత్, సాయి చంద్, శంకర్, శశి ప్రీతమ్‌తో పాటు కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం

**కరీంనగర్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కరీంనగర్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే జమిలీ ఎన్నికల్లో సనాతన హైందవ ధర్మ రక్షణ ఎజెండాతో ముందుకు సాగుతామని తెలిపారు. నగరంలోని వావిలాలపల్లి గుండ్ల హనుమాన్ దేవాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ, జనసేన పార్టీ 2014 మార్చి 14న పవన్ కళ్యాణ్ స్థాపించారని, ఎన్నో అవమానాలు, ఇబ్బందులు ఎదురైనా మొక్కవోని దీక్షతో పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు సాగిందని, నేడు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిందని అన్నారు. పవన్ కళ్యాణ్ కృషి వల్లే ఈ స్థాయికి పార్టీ ఎదిగిందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో సన్నిహిత



సంబంధాలు కలిగి దేశహితం కోసం, సనాతన ధర్మ రక్షణ కోసం పార్టీని ప్రతి గడపకు తీసుకెళ్లాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారని, దానిలో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 17 వరకు కొనసాగుతుందని తెలిపారు. అభిమానులు, జాతీయవాదులు, హిందూత్వవాదులు సభ్యత్వం తీసుకొని పార్టీకి అండగా నిలవాలని కోరారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ, అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని పవన్ కళ్యాణ్ సూచించారని, కరీంనగర్‌లో అభివృద్ధి మాటున జరుగుతున్న అవినీతి, అక్రమాలను ఎండగడతామని బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాసర్ల మధుకర్ రెడ్డి, వొద్నల రాజు, సాధు మధుసూదన్ రెడ్డి, వావిలాల రోహిత్ రెడ్డి, టీ. రవీందర్ రెడ్డి, బేతి సురేందర్, బేతి రాజశేఖర్ రెడ్డి, నలుమాచు శ్రీనివాస్ రెడ్డి, చందు, వావిలాల రామ్ రెడ్డి, సురేష్ రెడ్డి, జగన్నాథ రెడ్డి, శ్రీపాల్, ఉమ్మెంతుల మదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యకర్తల సమక్షంలో డిప్యూటీ మేయర్‌కు ఘన సన్మానం



**కరీంనగర్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కరీంనగర్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొడ్ల శ్రావణ్ కుమార్, పైడా రవి, నాంపల్లి రమేష్, అప్పు రాజు, వంశీ, అనుదీప్, శశిధర్ పాల్గొని సునీల్ రావును అభినందించారు.

# హుజురాబాద్‌లో డంపింగ్ యార్డు రద్దు చేయాలంటూ డిమాండ్

**కరీంనగర్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

హుజురాబాద్ పట్టణ పరిధిలో కొత్తపల్లి, సిర్సపల్లి శివారులో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డును వెంటనే రద్దు చేయాలని స్థానిక ప్రజాసంఘాల నాయకులు చైర్‌పర్సన్ సుహాసినికి వినతిపత్రం అందజేశారు. గతంలో మడికొండ గ్రామంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా, అక్కడి ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. అనంతరం హుజురాబాద్‌లో ప్రతిపాదనలు తీసుకువచ్చి ప్రస్తుతం టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు



తెలిసింది. దీనిని నిలిపివేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. డంపింగ్ యార్డు ఏర్పాటుతో చుట్టుపక్కల గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, వ్యవసాయ భూములు నష్టపోయి పంటలు దెబ్బతింటాయని, ఈ ప్రాంతం ఎడారిగా మారే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. మున్సిపల్ పాలక మండలి సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలకల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, గూడూరు స్వామి రెడ్డి, మచ్చ సమ్మి రెడ్డి, తునికి సమ్మయ్య, మట్టెడ ప్రకాష్, సహదేవ్, భద్రయ్య, భిక్షపతి, సతీష్, స్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆంజనేయులు కు సన్మానం

**ఆమనగల్లు, మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**



ఆమనగల్లు మున్సిపాలిటీ 4వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ దుడ్డు ఆంజనేయులు యాదవ్ ను ఆ పార్టీ శ్రేణులు శనివారం జంగారెడ్డిపల్లి గ్రామ సమీపంలోని అంతిరింతుర శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శాలువా ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అధికార పార్టీ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా అనుక్షణం కష్టపడి గెలిచినందుకు అభినందించారు. సన్మానించిన వారిలో మాజీ వార్డు సభ్యులు పబ్బు పరమేష్ గౌడ్, కొమ్ము ప్రసాద్, శంకర్ నాయక్, శేఖర్, మహేష్ యాదవ్, బూరుగుపల్లి మహేష్ తదితరులు ఉన్నారు.

# శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల గడువు పెంపు




**కరీంనగర్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో బి.ఎ., బి.బి.ఎ., బి.కాం., బి.ఎస్సి. రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ పరీక్షల రుసుము గడువును పొడిగించింది. విద్యార్థులు మార్చి 18లోపు పరీక్ష రుసుము చెల్లించవలసి ఉంటుంది. ఆలస్యంగా చెల్లించేవారికి రూ.300 అపరాధ రుసుముతో మార్చి 24 వరకు అవకాశం కల్పించారు. పరీక్షలు ఏప్రిల్‌లో జరగనున్నాయి.ఎం.ఎడ్ మూడవ సెమిస్టర్ పరీక్షలు మార్చి 23 నుండి 30 వరకు, ఎల్.ఎల్.ఎం. మూడవ సెమిస్టర్ పరీక్షలు మార్చి 18 నుండి 24 వరకు నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం ప్రకటించింది. బి.ఫార్మసీ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలు మార్చి 23 నుండి ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి. విద్యార్థులు మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ లేదా ఆయా కళాశాలలను సంప్రదించాలని పరీక్షల నియంత్రణ అధికారి డా.డి. సురేష్ కుమార్ తెలిపారు.

# మాబ్ ఆపరేషన్ డ్రిల్‌పై సమగ్ర శిక్షణ



**కరీంనగర్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అల్లరి మూకలను అదుపు చేయడంలో పోలీసులకు వ్యూహాత్మక నైపుణ్యం అవసరమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పేర్కొన్నారు. కరీంనగర్ కమిషనరేట్ శిక్షణ కేంద్రంలో ఆర్మ్డ్ రిజర్వ్, క్విక్ రియాక్షన్ టీమ్ సిబ్బందికి "మాబ్ ఆపరేషన్ డ్రిల్"పై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు.ఈ శిక్షణలో భాగంగా అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. లాఠీ డ్రిల్, గ్యాస్ గన్ వినియోగం, స్మోక్ గన్ ఫైరింగ్, 'వజ్ర' వాహనం వినియోగంపై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. అల్లరి మూకలు ఆకస్మికంగా దాడి చేసినప్పుడు స్వీయ రక్షణ పాటిస్తూ వారిని ఎలా చెదరగొట్టాలో మాక్ డ్రిల్ ద్వారా చూపించారు.సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, ప్రజల ప్రాణ ఆస్తి రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల ప్రధాన కర్తవ్యం. ఉద్రిక్త పరిస్థితుల్లో సంయమనంతో వ్యవహరిస్తూనే చట్టబద్ధంగా అల్లరి మూకలను అదుపు చేయాలి. నిరంతర సాధన ద్వారానే క్లిష్ట సమయాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించగలం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రజనీకాంత్, జానీమియా, కిరణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో ఆసక్తికర సంఘటన




**సిద్దిపేట , మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఓ విశేషమైన ఘటన చోటుచేసుకుంది. బంధనాపురం ఎల్లయ్య 34 ఏళ్లుగా ఆర్టీసీ బస్సు డ్రైవర్‌గా సేవలందిస్తున్నారు. ఆయన కుమారుడు బంధనాపురం ప్రేమ్ తాజాగా ఆర్టీసీ బస్సు కండక్టర్‌గా పనిచేస్తున్నారు. తండ్రి, కుమారుడు ఇద్దరూ ఒకే బస్సులో డ్యూటీ చేయడం ప్రయాణికులకు ఆసక్తికరంగా అనిపించింది. ఎల్లయ్య మాట్లాడుతూ, 34 ఏళ్లుగా ప్రమాదరహిత డ్రైవర్‌గా సేవలందిస్తూ, ఉత్తమ డ్రైవర్‌గా అనేక అవార్డులు అందుకున్నాను. ఇప్పుడు నా కుమారుడితో కలిసి ఒకే బస్సులో డ్యూటీ చేయడం ఎంతో ఆనందంగా ఉంది అని తెలిపారు.

# పీటీసీలో ఘనంగా కానిస్టేబుళ్ల దీక్షాంత పరేడ్


**కరీంనగర్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (పోలీస్ శిక్షణ కేంద్రం)లో 99 మంది కొత్త కానిస్టేబుళ్ల దీక్షాంత పరేడ్ శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. గత సంవత్సరం జూన్ 16న ప్రారంభమైన తొమ్మిది నెలల బేసిక్ ఇండక్షన్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన శిక్షణార్థులు విధుల్లోకి చేరడానికి సిద్ధమయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గౌరవ వందనం స్వీకరించారు. పీటీసీ ప్రిన్సిపాల్ ఎం. పిచ్చయ్య సీపీకి పూలమొక్క అందజేసి ఆహ్వానించారు.శిక్షణలో సివిల్ విభాగం నుంచి 25 మంది, ఆర్మ్డ్ రిజర్వ్ నుంచి 13 మంది, తెలంగాణ స్పెషల్ పోలీస్ నుంచి 55 మంది, ఎస్పీఎఫ్, పి టి ఓ, ఐటీడిసి విభాగాల నుంచి 6 మంది మొత్తం 99 మంది శిక్షణ పూర్తి చేశారు. వీరిలో 27 మంది మహిళా కానిస్టేబుళ్లు ఉన్నారు.శిక్షణలో నూతన చట్టాలు (బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్, బీఎస్ఏ), మేజర్ ఔ మైనర్ యాక్ట్స్, వ్యక్తిత్వ వికాసం, ఫోరెన్సిక్ సైన్స్, స్థానిక




చట్టాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆయుధాల వినియోగం, ఫైరింగ్, డ్రిల్, యోగా, కరాటే, శారీరక వ్యాయామం, సైబర్ నేరాలపై అవగాహన, మానసిక ఒత్తిడి అధిగమించడం, ఆర్థిక నిర్వహణ వంటి అంశాలను నేర్పించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సీపీ చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. బెస్ట్ ఆల్ రౌండర్‌గా జి. రోహన్ (టీజీఎస్పి, వరంగల్), బెస్ట్ ఇండోర్ టాపర్‌గా టి. అఖిల (సివిల్, నారాయణపేట), బెస్ట్ అవుట్‌డోర్‌గా బి. సురేష్ (ఏఆర్, మహబూబాబాద్), బెస్ట్ ఫైరర్‌గా బి. మహేష్ (టీజీఎస్పి, కొమురం భీం ఆసిఫాబాద్) ఎంపికయ్యారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశంలో అగ్రగామిగా ఉంది. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అలవర్చుకొని, ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, నేరాలను అరికట్టడంలో చురుకైన పాత్ర పోషించాలి అని పిలుపునిచ్చారు. పీటీసీ ప్రిన్సిపాల్ ఎం. పిచ్చయ్య మాట్లాడుతూ, 2010లో ప్రారంభమైన ఈ శిక్షణ కేంద్రం ద్వారా ఇప్పటివరకు వేలాది మందికి శిక్షణ ఇచ్చామని, పీటీసీ అభివృద్ధికి సహకరిస్తున్న సీపీకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీటీసీ వైస్ ప్రిన్సిపాల్ మహేష్, డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

-ఉలుపాల శేఖర్ రెడ్డి



**దేవరకొండ మార్చి 14.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
చింతపల్లి మండల కేంద్రంలోని కేవీఎస్ విగార్డెన్స్ లో తీదేడు గ్రామానికి చెందిన కదారి ఆంజనేయులు శివాని గార్ల వివాహ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి,తీదేడు గ్రామ శాఖ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య,బిఆర్ఎస్ నాయకులు మర్రు రామారావు,ఉలుపాల పురుషోత్తం రెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్,మాదగోని కృష్ణ గౌడ్, బొడ్డ యాదగిరి,ఇడబోయిన చిన్న వెంకటయ్య,మెరిక శంకరయ్య,మెరిక పెద్ద శంకరయ్య,రెడ్డి పరమేష్, జక్కుల శ్రీను, రెడ్డి సైదులు, ఉడుత శంకరయ్య,మర్రు మోహన్ రా,శివర్ల పర్వతాలు,శివర్ల రాములు,ఉడుత పెద్ద వెంకటయ్య, ఉడుత చిన్న వెంకటయ్య,మెండె మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**గంగాధర, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యాన్ని కలిసిన బూరుగుపల్లి స్వశక్తి సంఘం మహిళలు, గ్రామంలో అదనపు స్వశక్తి సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి రాజకీయ, ఆర్థిక శక్తిగా ఎదగాలని సూచించారు. మహిళల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఆయన, స్వశక్తి సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తమ అభ్యర్థనను వెంటనే అంగీకరించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినందుకు మహిళలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.


# పదవ తరగతి పరీక్షల్లో మొదటి రోజు 37 మంది గైర్హాజరయ్యారు

- జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి




**నల్లగొండ ,మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లా వ్యాప్తంగా 106 పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి తెలుగు పరీక్ష సజావుగా జరిగినట్లు డీఈఓ భిక్షపతి తెలిపారు. 19,672 మంది విద్యార్థులకు గాను, 19,635 మంది విద్యార్థులు హాజరై 37 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. వీరిలో ముగ్గురు ప్రైవేటు విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. కలెక్టర్ బి. చంద్రశేఖర్ నాలుగు సెంటర్లను, అదనపు కలెక్టర్ మూడు సెంటర్లను, జిల్లా పరిశీలకులు మూడు సెంటర్లను జిల్లా విద్యాధికారి ఆరు సెంటర్లను, ఫ్లయింగ్ స్క్వాడ్ 43 సెంటర్లను తనిఖీ చేశారని తెలిపారు.

# తండ్రి మృతి.. పరీక్షలకు కుమారుడు



**మోత్కూరు, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
యాదాద్రి--భువనగిరి జిల్లాలో హృదయవిదారక సంఘటన చోటుచేసుకుంది. తండ్రి మరణాన్ని దిగమింగి ఓ విద్యార్థి పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యాడు.మోత్కూరుకు చెందిన కూరెళ్ళ ఎల్లయ్య నిన్న రాత్రి 10 గంటల సమయంలో గుండెపోటుతో మృతిచెందారు. ఆయన గుండాల మండలం వస్తకొండూరులో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. తండ్రి మృతిచెందిన దుఃఖాన్ని దిగమింగి కుమారుడు హర్షవర్ధన్ ఈ రోజు ప్రారంభమైన పదో తరగతి పరీక్షలకు హాజరయ్యాడు.గ్రామంలో ఈ సంఘటన తెలిసిన వారందరూ హర్షవర్ధన్ ధైర్యసాహసాలను ప్రశంసించారు. తండ్రి మృతితో కలిగిన బాధను తట్టుకుని విద్యాభవిష్యత్తు కోసం పరీక్షలకు హాజరైన ఈ ఘటన అందరినీ కదిలించింది.

# 10 క్షిపణులు పరీక్షించిన ఉత్తర కొరియా

**సియోల్: మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉత్తర కొరియా ఇవాళ తూర్పు జలాల్లోకి 10 బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించినట్లు దక్షిణకొరియా వెల్లడించింది. అమెరికాతో దక్షిణకొరియా సంయుక్త సైనిక విన్యాసాల్లో పాల్గొన్న నేపథ్యంలో ఉత్తర కొరియా తాజాగా క్షిపణి పరీక్షకు పూనుకున్నది. ఉత్తర కొరియా రాజధాని ప్యోంగ్‌యాంగ్ సమీపం నుంచి ఆ క్షిపణులను ఫైర్ చేసినట్లు దక్షిణ కొరియా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ తెలిపారు. అయితే ఆ క్షిపణులు ఎంత దూరం ప్రయాణించాయో తెలియదు. ఎనకామిక్ జోన్ సమీపంలో ఆ క్షిపణులు పడినట్లు జపాన్ రక్షణ మంత్రి పేర్కొన్నారు. ఉత్తర కొరియా నిర్వహించిన క్షిపణి పరీక్షల సమాచారాన్ని జపాన్, అమెరికాతో ఎప్పటికప్పుడు పంచుకున్నట్లు దక్షిణ కొరియా వెల్లడించింది. ఉత్తర కొరియా పరీక్షించిన క్షిపణులు సుమారు 340 కిలోమీటర్ల దూరం ప్రయాణించినట్లు జపాన్ రక్షణ శాఖ వెల్లడించింది.

# ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్ శానమోని సత్యం



**ఆమనగల్లు, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎన్నికల సమయంలో గ్రామ ఆడపడుచులకు కానుకగా 5000 అందిస్తానని ఇచ్చిన మాటను సింగంపల్లి సర్పంచ్ శానమోని సత్యం నిలబెట్టుకున్నారు. వరికుప్పల కవిత కృష్ణయ్య కుమార్తె పెళ్లి సందర్భంగా ఆడపడుచు కానుక కింద 5000 అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం పట్ల ప్రశంసలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిహెచ్ శ్రీను, శానమోని తానేష, చింతకింది అయోధ్య, ప్రభాకర్, వంశీ, మనీ, చింటూ, శ్రీశైలం, శేఖర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరల పెరుగుదల, కొరతపై ఉప్పల్ యువజన కాంగ్రెస్ ఆందోళన



**ఉప్పల్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దేశంలో పెరిగిన గ్యాస్ ధరలు, కొరతకు నిరసనగా ఉప్పల్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం రింగ్ రోడ్ చౌరస్తాలో వినూత్న ఆందోళన చేపట్టారు. కట్టెల పొయ్యిపై వంటచేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ, "కేంద్ర ప్రభుత్వం దేశంలో గ్యాస్ కొరత లేదని చెబుతున్నా, వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. వంటగ్యాస్ ఏజెన్సీల వద్ద భారీ క్యూ లైన్లు కనిపిస్తున్నాయి. గ్యాస్ కొరత కారణంగా హోటళ్లు మూతపడుతున్నాయి. సిఎన్‌జి, ఎల్పిజి ఇంధనంపై ఆధారపడే ఆటో, క్యాబ్ డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా ఉంది. రాత్రి నుండి లైన్లో నిలబడ్డా ఉదయం వరకు గ్యాస్ అందడం లేదు" అని అన్నారు. తక్షణమే ప్రధాని స్పందించి పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించి, కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌ను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పదో వార్డులోని జానమ్మ చెరువు అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కౌన్సిలర్లు నడికుడా శ్రావణి, పెంటయ్య, మురళీమోహన్ (అప్పి), దిలీప్, కొప్పునూరి ప్రవణ్, బచ్చలి నరేష్, గోపాల్, రాజు నాయక్, నేతలు జ్రుమద్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్, జీటి శ్రీనివాస్, మాధవులు యాదవ్, జయప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం

: చైర్మన్ బసవేశ్వర్



**షాద్‌నగర్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** షాద్‌నగర్ మున్సిపల్ బడ్జెట్--2026--27 సమావేశాలపై ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి చేసిన విమర్శలను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ తప్పుపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గత పదేళ్లలో పట్టణ అభివృద్ధి వెనుకబడింది. ఇప్పుడు కొత్త పాలకవర్గం బాధ్యతలు చేపట్టి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంటే ఆదిలోనే విమర్శలు గుప్పించడం తగదు. సమావేశాలు ఎంతో సాదాసీదాగా జరిగాయి. ఎవరి అభిప్రాయాలు వారు కౌన్సిల్‌లో వ్యక్తపరిచారు. సమావేశం ముగిసిన తర్వాత మాట్లాడే అవకాశం ఇవ్వలేదని రాజకీయ ప్రయోజనం కోసం ఆరోపణలు చేయడం సరికాదు" అని స్పష్టం చేశారు. చైర్మన్ బసవేశ్వర్ మాట్లాడుతూ, "అభివృద్ధి విషయాలు మానుకొని వృధా విమర్శలు చేయడం సరికాదు. మంచి ప్రయత్నం జరుగుతున్నప్పుడు 'రామాయణంలో పిడకల వేట' లాంటి తీరు మానుకోవాలి" అని విజ్ఞప్తి చేశారు.

**విమర్శలు మానుకో : వైస్‌చైర్మన్ అందేమోహన్**

మున్సిపల్ వైస్‌చైర్మన్ అందేమోహన్ మాట్లాడుతూ, "ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అనవసర విమర్శలు మానుకోవాలి. బడ్జెట్ సమావేశం విజయవంతంగా జరిగింది. పాలకవర్గంపై బురదజల్లే విధంగా మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్న సాకుతో సమావేశాలను ప్రతిష్టపాలు చేయడం తగదు. రాజకీయ రంగు పులిమి భ్రష్టు పట్టించాలని ప్రయత్నించడం సరికాదు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. అభివృద్ధిని ఎవరు అడ్డుకోలేరు" అని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండి సర్వర్ పాషా, పెంటయ్య, మురళీమోహన్ (అప్పి), స్థానిక నేత జమ్రుత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : దీపక్ జాన్



**ఇబ్రహీంపట్నం, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఐసీపీసీ చైర్మన్ రెవ. కె. దినాకర్, ఐయంపీసీ చైర్మన్ రెవ్. డి. కరుణాకర్, అసెంబ్లీ కోఆర్డినేటర్ పాస్టర్ ఎం. విక్టర్ సన్నుత్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రేవియార్డ్స్ సమస్యలు, ఐసీపీసీకి సంబంధించిన అంశాలను వివరించారు. దీనిపై స్పందించిన దీపక్ జాన్, సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బీద విద్యార్థులకు స్టైఫండ్లు, మహిళలకు కుట్టు మిషన్లు, ఉపాధి కోసం లోన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రిజిస్ట్రేషన్ ఉన్న చర్చికి రూ.30 వేల చర్చి అలంకరణ నిధులు, క్రిస్మస్ సందర్భంగా లవ్ ఫీస్ట్ నిర్వహణకు రూ.2 లక్షలు అందిస్తున్నామని వివరించారు. బీసీసీ సర్టిఫికెట్ పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే వారికి రెవిన్యూ అధికారులతో మాట్లాడి సర్టిఫికెట్లు అందేలా సహాయం చేస్తున్నామని చెప్పారు. క్రైస్తవులపై లేదా చర్చిలపై దాడులు జరిగితే పోలీస్ యంత్రాంగంతో సమన్వయం చేసి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. రాబోయే నెలల్లో అర్హులైన పేద క్రైస్తవులకు వ్యాపారం ప్రారంభించేందుకు రూ.50 వేల ఆర్థిక సహాయం అందించేలా జీఓ జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రయాణ సౌకర్యం కోసం ఎలక్ట్రిక్ స్కూటర్లు, పాస్టర్లకు నెలసరి వేతనం అందించే అంశాలపై కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఐసీపీసీ చైర్మన్ రెవ. కె. దినాకర్ మాట్లాడుతూ, "క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తున్న దీపక్ జాన్ క్రైస్తవులకు ఒక దీపం, దిక్సూచి వంటివారు. భవిష్యత్తులో ఆయన ఇంకా ఉన్నత పదవులు చేపట్టి పేద క్రైస్తవులకు మరిన్ని సేవలు అందించాలని దేవుని ప్రార్థిస్తున్నాం" అని అభినందించారు. కార్యక్రమంలో ఐసీపీసీ కార్యదర్శి రెవ. ఆర్. దేవకుమార్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్‌కు నల్లమల్ల పెద్దపులి ఛాయాచిత్రం జ్ఞాపిక




**అమ్రాబాద్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల అడవుల్లో జీవిస్తున్న చెంచు గిరిజనుల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులపై రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధికారులతో సమగ్రంగా చర్చించారు. శనివారం కుటుంబ సమేతంగా శ్రీశైలం దేవస్థానంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో భాగంగా ఆయన అమ్రాబాద్ మండలం మున్ననూరులోని తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్‌హౌస్‌లో కాసేపు విరామం తీసుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ చెంచు పెంటల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సోలార్ విద్యుత్, త్రాగునీటి సదుపాయాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమలు, నిధుల వినియోగం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు. అదేవిధంగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని సహజ వనరులు, జలపాతాలు, వన్యప్రాణి సంపద, శైవ క్షేత్రాలు, చారిత్రక కట్టడాలు, ఎకో టూరిజం అభివృద్ధి అవకాశాలపై కూడా అధికారులు సమగ్ర సమాచారం అందించారు. నల్లమల్ల అడవుల్లో వన్యప్రాణుల సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ, ఎకో టూరిజం ప్రణాళికలపై అటవీ శాఖ అధికారులు గవర్నర్‌కు వివరించారు. అలాగే ప్రజా పాలన ప్రగతి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా నల్లమల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో సంచరిస్తున్న పెద్దపులి ఛాయాచిత్రాన్ని ప్రత్యేక జ్ఞాపికగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు అందజేశారు. సహజ సౌందర్యం, వన్యప్రాణి సంపదను ప్రతిబింబించేలా రూపొందిన ఈ జ్ఞాపికను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, ఆర్డీవో యాదగిరి, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ననూరులో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని
# పరిశీలించిన కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లావ్యాప్తంగా శనివారం ప్రారంభమైన పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. 60 కేంద్రాల్లో 10,651 మంది విద్యార్థులకుగాను 10,630 మంది హాజరయ్యారు. 21 మంది గైర్హాజరయ్యారని, తొలి రోజు తెలుగు పరీక్షకు 98.80% హాజరు శాతం నమోదైందని డీఈఓ రమేష్‌కుమార్ తెలిపారు. అమ్రాబాద్ మండలం మన్ననూరులోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తాగునీరు, వైద్యశిబిరం, సిబ్బంది ఏర్పాట్లను పరిశీలించి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా 208 మంది విద్యార్థులకుగాను 207 మంది హాజరయ్యారని, ఒక విద్యార్థి గైర్హాజరయ్యారని కలెక్టర్‌కు అధికారులు వివరించారు. గైర్హాజరైన విద్యార్థి కారణాలను తెలుసుకోవాలని, ఉపాధ్యాయులు విద్యార్థులు పరీక్షలకు తప్పకుండా హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు. పరీక్షల్లో ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 34 పరీక్షా కేంద్రాలను అధికారులు తనిఖీ చేశారని, 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షణ చేపట్టాయని డీఈఓ తెలిపారు. తొలి రోజు ఎక్కడా ఇబ్బందులు లేకుండా తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని డీఈఓ రమేష్‌కుమార్ వెల్లడించారు.

## జూలూరి రమేష్‌బాబు--రాజేశ్వరి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం




**కల్వకుర్తి, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికుల ప్రాంగణంలో లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ జూలూరి రమేష్‌బాబు--రాజేశ్వరి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జూలూరి రమేష్‌బాబు మాట్లాడుతూ, “ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉంది” అని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుళ్ళపల్లి శ్రీధర్ మాట్లాడుతూ, “ప్రతినెలా సేవా కార్యక్రమాల ద్వారా క్లబ్‌ను మరింత ముందుకు తీసుకెళ్తాం” అని తెలిపారు. చార్టెడ్ అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ, “రాష్ట్రంలోని అన్ని లయన్స్ క్లబ్‌లలో కల్వకుర్తి క్లబ్ విశిష్టంగా పనిచేస్తోంది” అని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు, చార్టెడ్ అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్, అధ్యక్షుడు చిగుళ్ళపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల గోపాల్, గుబ్బ కిషన్, శ్రీనివాసులు, ప్రకాష్ బాలకృష్ణ, దారమోని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరిక





**సరూర్‌నగర్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్ జిల్లెలగూడ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కాలనీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఒంటేరు నరసింహా రెడ్డి, ఫెడరేషన్ సభ్యులు మరియు కాలనీవాసులు కలిసి భారతీయ జనతా పార్టీలో చేరారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు సమక్షంలో చేరిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ఒంటేరు నరసింహా రెడ్డికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ, “ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంపై దేశవ్యాప్తంగా విశ్వాసం పెరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై బీజేపీ చేస్తున్న రాజీలేని పోరాటం ప్రజలను ఆకర్షిస్తోంది. మహేశ్వరం నియోజకవర్గం నుండి భారీ ఎత్తున చేరికలు జరగడం శుభ పరిణామం. రాబోయే రోజుల్లో బీజేపీ తిరుగులేని శక్తిగా అవతరిస్తుంది” అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీఎస్ సుభాష్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శంకర్ రెడ్డి, మాజీ ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, మహిళా మోర్చా నాయకురాలు రజిని తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం


**-- చిన్నారులకు అక్షరాభ్యాసం**





**కందుకూరు, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని అగర్‌మియాగూడ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. గర్భిణీ తల్లులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించగా, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శోభారాణి, ఏఎన్‌ఎం మానెమ్మ, ఆశా వర్కర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్ గోసుల బాలమణి, వార్డు సభ్యురాలు లిక్కి జయమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్ ఆధ్వర్యంలో సర్పంచ్ స్వప్న శ్రీనివాస్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. గ్రామ గర్భిణీ తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్‌గా ఇమ్మడి ప్రవీణ్ పటేల్



**మహేశ్వరం, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన అమీర్‌పేట్ గ్రామానికి చెందిన ఇమ్మడి ప్రవీణ్ పటేల్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఫోరం చైర్మన్ యాదాల మహేశ్వర్‌రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ పటేల్ మాట్లాడుతూ, “తెలంగాణ ఉద్యమకారులను ఐక్యం చేస్తూ, తెలంగాణ పునర్నిర్మాణం కోసం కృషి చేస్తాను. ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పాటుపడతాను” అని పత్రికా ప్రకటనలో తెలిపారు.

# మైసిగండి నర్సరిని సందర్శించిన సీఈఓ కృష్ణారెడ్డి



**కడ్తాల్, మార్చి 14 ( నీలగిరి ఎక్స్ ప్రేస్ )** ప్రజా పాలన ప్రణాళిక లో భాగంగా శనివారం జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణా రెడ్డి కడ్తాల్ మండలం మైసిగండి నర్సరీ నీ సందర్శించి, మొక్కలను ప్రతి రోజు విధిగా 2 పూటలు నీరు పడుతూ, కలుపు తీస్తూ ఉండాలని సిబ్బందికి సూచించారు. మొక్కలను నేటెందుకు ఇప్పటి నుంచే స్థలాలను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నల్గొండ సెట్విన్‌ను రాష్ట్రంలోనే ఉత్తమ శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దుతా మంత్రి :కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ, మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** శనివారం నల్గొండలోని సెట్విన్ శిక్షణ కేంద్రంలో సర్టిఫికెట్ల ప్రధానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నల్గొండ సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ కేంద్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి హామి ఇచ్చారు యువత ఉపాధి మార్గాలను ఎంచుకుని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వ ప్రోత్సాహాన్ని ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలని మహిళలకు సూచించారు సెట్విన్ శిక్షణ కేంద్రాల ద్వారా యువతకు వృత్తి నైపుణ్యాలు పెంపొందించాలని సూచించారు నల్గొండలో స్కిల్ డెవలప్మెంట్ కోసం ఐటీఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్,న్యాక్ సెంటర్ ఏర్పాటు చేసిసెట్విన్ కేంద్రంలో అవసరమైన అన్ని సౌకర్యాలు త్వరలోనే కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఆఫీస్ ఖాన్, అధికారులు పాల్గొన్నారు

## రంజాన్ ఇఫ్తార్ తోఫా కిట్లను పంపిణీ చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**మార్చి 14 అమీర్పేట్ మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంజాన్ సందర్భాన్ని పురస్కరించుకొని డాక్టర్ కోటా నీలిమ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇఫ్తార్ తోఫాను బాపునగర్లో ముస్లిం సోదరులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సుమారు వందమందికి పైగా ముస్లిం సోదరులు పాల్గొని ఇఫ్తార్ తోఫాను తీసుకున్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ , దేవులపల్లి రవి కిరణ్, ఎస్ఎస్ రావు, డాక్టర్ హరిదేవరాయ చౌదరి ప్రొఫెసర్, అసిఫ్ అలీ, అర్ఫత్, వినోద్, రాజేష్, అనిత, దేవి,తదితరులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

**సర్పంచ్ లక్ష్మమ్మ రవి మాదిగ**





**మహేశ్వరం, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో ప్రజా పాలన--పల్లె ప్రగతి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ మాట్లాడుతూ, “పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలి” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నర్సరీ షెడ్ నెట్ ఏర్పాటు చేయగా, వీధి కుక్కల సర్వే చేసి వ్యాక్సినేషన్ అంశంపై చర్చించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులిమామిడి జనార్ధన్ గౌడ్, విలేజ్ సెక్రటరీ శ్రీనివాస్, బొజ్జం మల్లేష్, మంగ శ్రీనివాస్, గూడెపు రాధా కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు





**కరీంనగర్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. శనివారం మొదటి రోజు కరీంనగర్ ఓల్డ్ హై స్కూల్, ధన్గర్ వాడి పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆమె పరిశీలించారు.పరీక్షా గదుల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మరుగుదొడ్లు, తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడా చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అదనంగా, సాయి కృష్ణ థియేటర్ సమీపంలోని ఎస్సార్ డిజె స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తనిఖీ చేశారు. పరీక్షా నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, వసతులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని ఆయన సూచించారు.

## విజయవంతంగా అంజన్న ఆశీర్వాద యాత్ర



**కరీంనగర్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: కరీంనగర్‌లో అంజన్న ఆశీర్వాద యాత్ర భక్తి పారవశ్యంతో కొనసాగుతోంది. ఎండను లెక్క చేయకుండా బండి సంజయ్‌తో కలిసి కాషాయ సైన్యం అడుగులు వేస్తూ ముందుకు సాగింది. పాదయాత్రలో అడుగడుగునా స్వచ్ఛంద సంస్థలు, బీజేపీ శ్రేణులు మంచినీళ్లు, మజ్జిగను అందుబాటులో ఉంచి సేవలందించారు.జై హనుమాన్... జై శ్రీరాం' నినాదాలతో భక్తి గీతాలు మార్మోగాయి.ఆధ్యాత్మిక వాతావరణంలో కాషాయ జెండాలు రెపరెపలాడుతూ యాత్ర కొనసాగింది. రాజకీయాలతో సంబంధం లేకుండా, పూర్తిగా భక్తి పాటలు, ఆధ్యాత్మిక వాతావరణంలోనే బండి సంజయ్ పాదయాత్ర సాగింది.

## పేదల వైద్యానికి పెద్దపీట

**ఇల్లంతకుంట, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం పెద్దలింగాపూర్ గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి పేదల వైద్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను విస్తరించి మౌలిక వసతులు కల్పిస్తూ మందులు అందుబాటులో ఉంచుతోందని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తోందని తెలిపారు. అదే రోజు వల్లంపట్ల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్ర భవనానికి, జవహర్‌పేట గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. పోరండ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే కాకుండా ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే ఈ పథకం లక్ష్యమని పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన సితార రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్యనారాయణ సమక్షంలో జంగపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక





**గన్నేరువరం, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామ సర్పంచ్ తాడూరి కరుణశ్రీ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ మహంకాళి ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఎల్ఎండి కాలనీలోని ప్రజాభవన్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు వార్డు సభ్యులు ఇరుమాండ్ల ఎల్లేష్, అలువాల ప్రదీప్ కూడా కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ గన్నేరువరం మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి, పార్టీ నాయకులు అలువాల కోటి, నందికొండ తిరుపతిరెడ్డి, మోరపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**పెద్దపల్లి, మార్చి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి రూ.5 లక్షలతో రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ప్రజాపాలనలో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో గ్రామ సమస్యలను ప్రజల భాగస్వామ్యంతో పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిలారపు శ్రీనివాస్, వార్డు సభ్యులు పేర్క రాజమ్మ, పేర్క రాజేందర్, మెట్టు రాజేందర్, కలవేన సతీష్, కాంగ్రెస్ నాయకులు ఎలా బోతారం శంకర్, తాటిపాముల నరసయ్య, కనుకుంట్ల మల్లయ్య, జోగు రాజయ్య, నాగరాజు, అనిల్, నరేష్, జోగు శ్రీనివాస్, జయరాజ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్‌లో నూతన ఎస్సైకి ఘన సన్మానం



**అమ్రాబాద్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

అమ్రాబాద్ మండల కేంద్రానికి కొత్తగా వచ్చిన ఎస్సై హనుమంత రెడ్డికి ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు స్వీట్లు తినిపించి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఎల్లవేళలా శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని ఎస్సై హనుమంత రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల హరి నారాయణ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ లడ్డు యాదవ్, మాజీ ఎంపీటీసీ కేశవులు, కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వారసంతలో గోరక్షణ చట్టం ఉల్లంఘన



**గంగాధర, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో జరిగిన వారసంతలో 1977 గోరక్షణ చట్టాన్ని అతిక్రమిస్తూ పశువుల క్రయవిక్రయాలు జరిగినట్లు దేశీ గోవంశ లక్షణ సంస్వర్ధన సమితి, విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర గోశాల సంపర్క్ ప్రముఖ ఊటుకూరి రాధాకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో పరిశీలనలో బయటపడింది.పశు వైద్యాధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శి హాజరు లేకుండా ప్రైవేటు వ్యక్తుల సమక్షంలో పశువుల కొనుగోలు, అమ్మకాలు జరగడం గమనించారని ఆయన తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను వివరణ కోరగా కాంట్రాక్టర్ దురుసుగా ప్రవర్తించాడని, దీనిపై గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రాధాకృష్ణరెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బస్తీ ముఖ్య శిక్షక్ జోగిని పెల్లి సంజీవరావు, భారతీయ కిసాన్ సంగ్ నాయకులు పోరెడ్డి సంజీవరెడ్డి, బీజేపీ నాయకులు కర్ర ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాల పరిశీలన



**సిద్దిపేట, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

జిల్లా కలెక్టర్ కె. హైమావతి సిద్దిపేట అర్బన్ మండలం రంగధాంపల్లి, నంగునూరు మండలం రాజగోపాలపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఎస్ఎస్ఎస్--2026 బోర్డు మార్గదర్శకాల ప్రకారం విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయేలా చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. పరీక్షా గదుల్లో పుస్తకాలు, చార్టులు లేకుండా, మాస్ కాపీయింగ్ జరగకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లను అనుమతించరాదని, 144 సెక్షన్ అమలు చేసి గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులకు ఆదేశించారు. తరువాత నంగునూరు మండలంలోని నర్మేట గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అన్నం, చిక్కుడుకాయ, టమాట పప్పు, రసం, పెరుగు నాణ్యతను పరిశీలించారు. టమాట పప్పు నాణ్యత మెరుగుపరచాలని, కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వండిన ప్రతి వంటకం రుచికరంగా ఉండి విద్యార్థులు తృప్తిగా తినేలా చూడాలని, విద్యార్థుల హాజరు ప్రకారం వంట సరుకులు అందించాలని ఎస్ఓకు ఆదేశించారు.

## పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు



**హుస్నాబాద్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి అద్భుత ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. కష్టపడి చదివి, సమయాన్ని వృథా చేయకుండా సరైన ప్రశ్నలకు సమాధానాలు రాయాలని, భయం వీడితే విజయం మనదేనని అన్నారు. మంచి మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు పొందాలని, ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. జీవితంలో మొదటి పబ్లిక్ పరీక్ష రాస్తున్నందున ఎలాంటి ఒత్తిడి లేకుండా ముందుకు సాగాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులను కోరారు.

# మునగనూరు లో నూతన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**రంగారెడ్డి జిల్లా, మార్చి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆదిబాట్ల సర్కిల్ పరదిలోని మునగనూరు లో నూతన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయం తో మునగనూరు,తొర్రూరు, రాగన్నగూడ, తుర్కయంజాల్, మన్నెగూడ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రిజిస్ట్రేషన్ కోసం వనస్థలిపురం వెళ్ళల్సిన అవసరం ఇకపై ఉండదాని తెలిపారు. ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు సులభంగా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో పనూతన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రాంత ప్రాంత ప్రజలు ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ పనుల కోసం



దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు ఈ కార్యాలయం ప్రారంభంతో సమయం మరియు ఖర్చు రెండూ తగ్గి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు పారదర్శకంగా, వేగంగా సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం ముంగనూరు కు రాకుండ అడ్డుకుండేందుకు కొందరు కుట్రలు చేసిన పట్టుపట్టి మీకోసం మునగనూరు కు తీసుకువచ్చానని ఎమ్మెల్యే తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అన్ని సౌకర్యాలు కలిపించాలని ఎక్కడ అవినీతి అనేది లేకుండా అధికారులు పని చేయాలనీ ఎమ్మెల్యే సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన మహిళా దినోత్సవ సంబరాలు...

-ముఖ్యఅతిథిగా హాజరైన టీజీ ఎస్సిడిడి ఎంఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ...

**ఫిబ్రవరి 14, సూర్యాపేట(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్, మరియు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఎస్సిడిడి మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు కె.లత, తుంగతుర్తి ఏ ఎస్ సి డి ఓ తారాబాయి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పద్మ ల నేతృత్వంలో మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం హాల్ లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి సంబరాలు



జరుపుకున్నారు. అనంతరం టిజి ఎస్సిడిడి ఎంఎస్ ఎ ఉమెన్స్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్, సూర్యాపేట జిల్లా సూపరింటెండెంట్ మరియు ఏ ఎస్ సి డి ఓ కె.లత, జిల్లా హెచ్ డబ్ల్యు ఓస్ అధ్యక్షురాలు పద్మ, తుంగతుర్తి ఏఎస్సిడిఓ తార బాయి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు నిర్మల, వాణి జ్యోత్స్న, ఇందిర, మమత, నీలమ్మ, సరిత, మహబూబా లను టిజి ఎస్సిడిడి మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, చీఫ్ అడ్వైజర్ జంపాల సజన్ కుమార్, శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు నాగేందర్, టిజిఎస్సిడిడి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గణపురం రవి, సీనియర్ హెచ్ డబ్ల్యు ఓ లు రామానుజాచార్యులు, ఉప్పలయ్య, భాస్కర్, లింగరాజు, నాగరాజు, దేవదాస్, కమలాకర్, డిఎస్సిడిఓ కార్యాలయ మినిస్టీరియల్ స్టాఫ్ రాధా, యాదగిరి, యాదయ్య, రవికుమార్, రవి ప్రసాద్ తదితరులను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



**ఆమనగల్లు, మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే మున్సిపల్ పాలకవర్గ ధ్యేయమని ఛైర్మన్ పత్యానాయక్ తెలిపారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా శనివారం పట్టణ కేంద్రంలోని 7వ వార్డులో జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి, వార్డు కౌన్సిలర్ నిరంజన్ గౌడ్ లతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా ప్రజలతో మాట్లాడి సమస్యలను అధ్యయనం చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలనూ పరిష్కరించే దిశగా చొరవ తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామన్నారు. దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పుల్లారెడ్డి అనూష శ్రీశైలం, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, బీజేపీ జిల్లా నాయకులు గోరటి నర్సింహా, మాజీ కౌన్సిలర్లు విజయ్ కృష్ణ, కృష్ణ యాదవ్, బ్రహ్మం, విడియాల రవి, శ్రీను, విజయ్, గుజ్జరి శ్రీను, పాలది శ్రీను మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలి

- ఎంపీడీఓ కుసుమ మాధురి



**ఆమనగల్లు, మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నర్సరీల్లోని మొక్కలు ఎండిపోకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ కుసుమ మాధురి సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా శనివారం మండల పరిధిలోని మేడిగడ్డ తండా గల నర్సరీ, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం లను సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్ నాయక్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షించి సిబ్బందితో నీళ్లు పట్టించాలని సూచించారు. అదేవిధంగా ఉచిత మెగా గాలికుంటు వ్యాధి నిర్మూలన శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుక్కలకు వ్యాక్సినేషన్ అందించాలని వెటర్నరీ డాక్టర్స్ కు సూచించారు. గ్రామంలో త్వరగా తిను ఇంకుడు గుంతలో నిర్మాణాలు చేపట్టాలని పాలకవర్గానికి తెలిపి డ్రెయినేజీలను పరిశీలించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఏపీవో మాధవరెడ్డి, ఎఫ్ ఏ రవీందర్, మరియు అంగన్వాడి కార్యకర్తలు, వెటర్నరీ డాక్టర్లు తదితరులు ఉన్నారు.

# ఘనంగా డైరెక్టర్ అజీమ్ జన్మదిన వేడుకలు

**ఆమనగల్లు, మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ జన్మదిన వేడుకలు శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానీతులు, మాజీ





ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా లు ముఖ్య అతిథిగా హాజరై శాల్వాతో ఘనంగా సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తు రాజకీయాల్లో రాణించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి, డిగ్రీ కృష్ణ, వెంకట్ రెడ్డి, ఆరిఫ్, విష్ణు తదితరులు ఉన్నారు.

# ప్రతి ఇంటికి సౌర విద్యుత్ పలకల ఏర్పాటు



**బల్మూర్, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నాగర్కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇందిర సౌర గిరి జల వికాసం పథకం కింద ప్రతి ఇంటిపై సోలార్ సౌర విద్యుత్ పలకల ఏర్పాటు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిపై 3 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, గృహ అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు మిగులు విద్యుత్తును గ్రిడ్‌కు సరఫరా చేస్తూ గ్రామస్తులు ఆదాయాన్ని పొందుతారని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి ఇంటికి సౌర విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పర్యావరణహితంగా ఉండటమే కాకుండా ఆదర్శవంతమైన సౌర గ్రామంగా నిలుస్తుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు



**ఎలిగేడు, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో శనివారం పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ కేంద్రంలో ఎలిగేడు, ధూళికట్ట, సుల్తానాపూర్, జడ్పీహెఎస్ ఉన్నత పాఠశాలలకు చెందిన 66 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి శారద పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరు, కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ ఎస్. లక్ష్మన్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ సంజీవరెడ్డి, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ మార్చి 14. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** మిర్యాలగూడ పట్టణంలోని 47వ వార్డ్ ఇస్లాం పురం నందు మాజీ కౌన్సిలర్ ఘని మరియు కౌన్సిలర్ ఫరూక్ వారి ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినం 24వ రోజు ఉపవాస దీక్షలలో భాగంగా నిర్వహించిన. ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి .ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తి శ్రద్దతలో నిర్వహించే పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలను 24 రోజులు విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రతిఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేసారు,ప్రతిఒక్కరు ఈ పవిత్ర ఉపవాస దీక్షలను భక్తి శ్రద్దలతో పూర్తి చేసుకొని అల్లా ఆశీస్సులు పొందాలని అన్నారు. మనం ఎల్లప్పుడూ మన మిర్యాలగూడలో కుల మతాలకు అతీతంగా ఐకమత్యంతో ఉంటూ,ఇరు మతాలను గౌరవించుకుంటూ ఈ సమాజానికి ఆదర్శ వంతంగా ఉండాలని అన్నారు.. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సోదరులకు అందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్, అబ్దుల్లా, ఇంద్ర కుమార్, రవి నాయక్, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

-సమాజంలో మత సామరస్యాన్ని, ఐక్యతను పెంపొందించి మానవత్వమే పరమావధిగా సాగే పవిత్ర మాసం రంజాన్.

-ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ .




**దేవరకొండ మార్చి 14. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
చింతపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి పాల్గొని, అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ . ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు,ముస్లిం మత పెద్దలు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సిడిడి మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ డైరీ 2026 ఆవిష్కరణ



**సూర్యాపేట, మార్చి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎస్సిడిడి మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ వార్షిక డైరీ--2026ను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ సీతారామారావు, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, డీఎస్సీడీఓ దయానందరాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం టీజీ ఎస్సిడిడి సూర్యాపేట డీఎస్సీడీవో కార్యాలయ సూపరింటెండెంట్, ఉమెన్స్ వింగ్ అధ్యక్షురాలు కె. లత ఆధ్వర్యంలో జరిగింది. తుంగతుర్తి ఏఎస్సిడిఓ తారాబాయి, చీఫ్ అడ్వైజర్ జంపాల సజన్‌కుమార్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ, “సోషల్ వెల్ఫేర్ చరిత్రలో తొలిసారిగా డైరీ రూపొందించడం అభినందనీయమైన విషయం” అని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ సీతారామారావు కూడా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూ ఓల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు నాగేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గణపురం రవి, సీనియర్ హెచ్‌డబ్ల్యూ ఓలు రామానుజాచార్యులు, ఉప్పలయ్య, భాస్కర్, నిర్మల, వాణి, జ్యోత్స్న, ఇందిర, మమత, నీలమ్మ, సరిత, మహబూబా, లింగరాజు, నాగరాజు, దేవదాస్, కమలాకర్, డీఎస్సీడీఓ కార్యాలయ మినిస్టీరియల్ స్టాఫ్ రాధా, యాదగిరి, యాదయ్య, రవికుమార్, రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**ఆమనగల్లు,మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు మండలం అకుతోటపల్లి గ్రామానికి చెందిన శ్రీపాతి గీతా నరేందర్ రెడ్డి కుమార్తె అదితి వివాహం రఘురాం రెడ్డి తో శనివారం హైదరాబాద్ బడంగ్ పేట్ ప్రజా భవన్ ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. వివాహ వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ జడ్పీటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట వెంకట్ రెడ్డి, ఖాదర్ ఖాద్రి, బాలు, షఫీ తదితరులు ఉన్నారు.

# ప్రారంభమైన ‘పది’ పరీక్షలు





- మొదటి రోజు ఒక్కరు గైర్హాజరు
- 99 శాతం మంది హాజరు
- పలు కేంద్రాలను తనిఖీ చేసిన ఎంఈవో

**ఆమనగల్లు, మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పదో తరగతి వార్షిక పరీక్షలు ఆమనగల్లులో శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 2 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష జరిగింది. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. మొదటి రోజు లాంగ్వేజ్ పరీక్షలు నిర్వహించారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారిని కూడా



పరీక్షకు అనుమతించారు. మొత్తం 524 మంది విద్యార్థులకు 523 మంది (99శాతం) విద్యార్థులు హాజరయ్యారు. ఒక్కరు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిరాక్స్ సెంటర్లను ముందుగానే మూసివేయించారు. పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలలోని పరీక్ష కేంద్రాలను ఎంఈఓ పాండు తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీసీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏఎన్ఎం, సిబ్బంది, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని సూచించారు

# ఘనంగా వీవైశ్య ఆవిర్భావ దినోత్సవ వేడుకలు








**హైదరాబాద్, మార్చి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వ్యాపారమే కాదు... సేవ కూడా మా దినచర్యలో భాగమే అన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న వీవైశ్య కౌండిన్య సభ్యులు తమ సేవాభావాన్ని మరోసారి చాటుకున్నారు. హైదరాబాద్‌లో వీవైశ్య కౌండిన్య బిజినెస్ గ్రూప్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు.గ్రూప్ అధ్యక్షుడు కండె నిశాంక్ ఆధ్వర్యంలో ఉదయం కర్మన్‌ఘాట్ ప్రాంతంలోని వావ్ కిడ్స్ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 150 మంది విద్యార్థులకు ప్రాథమిక దంత పరీక్షలు నిర్వహించి, వారికి టూత్‌పేస్ట్‌లు మరియు ఇతర




దంత సంరక్షణ సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థుల్లో దంత ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ పరిశుభ్రతపై వైద్యులు సూచనలు చేశారు. అనంతరం సభ్యులు గాంధీ ఆస్పత్రికి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న రోగులు మరియు వారి వెంట ఉన్న బంధువులకు పండ్లు, బిస్కెట్లు, శీతల పానీయాలు వంటి అవసరమైన సామగ్రిని అందజేశారు. ఈ సేవా కార్యక్రమాలు సమాజం పట్ల తమ బాధ్యతను ప్రతిబింబిస్తున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. కండె నిశాంక్, ఊరే శ్రీనివాస్, విజయ్ కుమార్, అభిషేక్, సందీప్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు. సమాజ సేవే అసలైన వ్యాపార ధర్మమని వీవైశ్య కౌండిన్య సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పెట్రోల్ పంపులకు కేంద్రం వార్నింగ్

**న్యూఢిల్లీ ,మార్చి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఇరాన్ పై ఇజ్రాయెల్ , అమెరికా యుద్ధం నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుందంటూ జరుగుతున్న ప్రచారానికి తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ముందుజాగ్రత్తగా పెట్రోల్ , డీజిల్ ను.. సీసాలు, డబ్బాలు లాంటి విడి పాత్రలలో నిల్వ చేసుకోవడంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన జారీచేసింది. అదే సమయంలో దేశవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది.ఇటీవల తమిళనాడులోని ఒక రిటైల్ అవుట్‌లెట్‌లో వినియోగదారుడికి లూజ్ కంటైనర్‌లో




పెట్రోల్ పోసిన విషయం తమ దృష్టికి వచ్చిందని పెట్రోలియం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది భద్రతా నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని, అందుకే ఆ పెట్రోల్ బంక్ లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకున్నామని వెల్లడించింది. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నది. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని రిటైల్ అవుట్‌లెట్‌లు, డీలర్లకు కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. ఇంధనాన్ని సరఫరా చేసేటప్పుడు భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. పెట్రోల్ వంటి మండే స్వభావం ఉన్న ఇంధనాన్ని అసురక్షిత పద్ధతుల్లో నిల్వ చేయడంవల్ల తీవ్రమైన అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం సూచించింది.

# బిజినెస్

## జస్ట్.. 5 నిమిషాల ఛార్జ్‌తో 800 కిలోమీటర్ల మైలేజ్..

ఈ కారు ఫీచర్స్ తెలిస్తే నోరెళ్లబెడతారు..

ఈ మధ్యకాలంలో ఎలక్ట్రిక్ వాహనాలు వాడేవారి సంఖ్య అంతకంతకూ పెరిగిపోతుంది. అయితే ఎలక్ట్రిక్ అనగానే అందరికీ గుర్తొచ్చే ప్రధాన సమస్య ఛార్జింగ్ సమయం. ఈ అడ్డంకిని అధిగమిస్తూ చైనాకు చెందిన ప్రముఖ ఈవీ దిగ్గజం బీవైడీ ఒక సంచలన ప్రకటన చేసింది. తన ప్రీమియం సబ్-బ్రాండ్ అయిన డెంజా నుంచి రాబోతున్న 9 GT మోడల్‌తో ఛార్జింగ్ వేగంలో కొత్త చరిత్ర సృష్టించబోతోంది. వచ్చే నెలలో ఐరోపా మార్కెట్లో ఈ కారును విడుదల చేసేందుకు సంస్థ సర్వం సిద్ధం చేసింది.

**మెరుపు వేగంతో ఫ్లాష్ ఛార్జింగ్**

సాధారణంగా ఈవీ బ్యాటరీ ఛార్జ్ అవ్వడానికి గంటల సమయం పడుతుంది. కానీ డెంజా Z9 GTలో ప్రవేశపెట్టిన సరికొత్త ఫ్లాష్ ఛార్జింగ్ సాంకేతికతతో కేవలం 5 నిమిషాల్లోనే 10శాతం నుండి 70శాతం వరకు బ్యాటరీని నింపవచ్చు. ఇది



పెట్రోల్ బంకులో ఇంధనం నింపే సమయంతో దాదాపు సమానం. అత్యంత కఠినమైన వాతావరణ పరిస్థితుల్లోనూ ఈ కారు అద్భుత పనితీరు కనబరుస్తుంది. 30 డిగ్రీల సెల్సియస్ వంటి గడ్డకట్టే చలిలో కూడా కేవలం 12 నిమిషాల్లో 20శాతం నుండి 97శాతం వరకు ఛార్జింగ్ పూర్తవుతుందని సంస్థ వెల్లడించింది.

**ఒక్కసారి ఛార్జ్ చేస్తే 800 కిలోమీటర్లు**

ఈ కారు కేవలం ఛార్జింగ్ వేగంలోనే కాదు, ప్రయాణ దూరంలోనూ రికార్డులు సృష్టిస్తోంది. పూర్తి స్థాయిలో ఛార్జింగ్ చేస్తే సుమారు 800 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. ఈ కారులో మూడు మోటార్ల వ్యవస్థను ఉపయోగించారు. ఇది దాదాపు 1,000 హార్స్‌పవర్ సామర్థ్యాన్ని అందిస్తూ కారును అత్యంత వేగంగా అంటే 100 ని.వేగాన్ని కేవలం 3 సెకన్లలోనే అందుకుంటుంది.

**ఐరోపా మార్కెట్ లక్ష్యంగా..**

ప్రస్తుతం చైనాలో మంచి గుర్తింపు పొందిన డెంజా బ్రాండ్‌ను, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో ముఖ్యంగా ఐరోపాలోని లగ్జరీ కార్ల మార్కెట్లోకి బీవైడీ తీసుకెళ్తోంది. పోర్షే టైకాన్ వంటి లగ్జరీ స్పోర్ట్స్ కార్లకు ఇది గట్టి పోటీనిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కారు ధర మరియు పూర్తి ఫీచర్లను వచ్చే నెలలో జరిగే లాంచ్ ఈవెంట్‌లో అధికారికంగా ప్రకటించనున్నారు.

**ముఖ్య విశేషాలు:**

మోడల్: డెంజా Z9 GT (Denza Z9 GT)


టెక్నాలజీ: 800ఎ హై-వోల్టేజ్ ప్లాట్‌ఫామ్ & ఫ్లాష్ ఛార్జింగ్.

రేంజ్: 800 కి.మీ.

ప్రత్యేకత: మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద కూడా వేగవంతమైన ఛార్జింగ్.

## మహిళలకు ఇదే లక్కీ ఛాన్స్..

రికార్డ్ స్థాయిలో పతనం.. మైండ్ బ్లాంక్ అయ్యే తగ్గింపు



బంగారం, వెండి ధరలు రికార్డ్ స్థాయిలో పతనం అవుతున్నాయి. గత రెండు రోజులుగా భారీ స్థాయిలో దిగి వస్తున్నాయి. నిన్న ఒక్క రోజే 1500కుపైగా దిగి రాగా, వెండిపై ఏకంగా 10 వేల రూపాయల వరకు దిగి వచ్చింది. అలాగే గత మూడు రోజుల కిందట రూ. లక్షా 64 వేలు ఉన్న బంగారం.. ఒక్కసారిగా రూ.లక్షా 59 వేల దిగివచ్చింది.తాజాగా నమోదైన ధరలను చూస్తే మైండ్ బ్లాంక్ అవ్వాల్సిందే. రికార్డ్ స్థాయిలో తగ్గుముఖం పట్టాయి. తాజాగా శనివారం 10 గంటల సమయంలో నమోదైన ధరలను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాములపై ఏకంగా 1030 వరకు తగ్గుముఖం పట్టగా, 22 క్యారెట్ల 950 రూపాయలు తగ్గింది. ఈ ధరలు తగ్గుముఖం పట్టిన తర్వాత హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,600 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,46,350 వద్ద కొనసాగుతోంది.ఇక వెండి విషయానికొస్తే రికార్డు స్థాయిలో దిగి వస్తోంది. కిలోపై 4900 రూపాయలు తగ్గి ప్రస్తుతం కిలో వెండి ధర 2,75,000 వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్‌లో కాస్త ఎక్కువగా ఉంది. ఇక్కడ రూ.2,80,000 వద్ద కొనసాగుతోందిమరోవైపు మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు ముడి చమురు ధరలను పెంచుతున్నాయి. చమురు ధరలు పెరగడం వల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుందనే భయాలు పెరిగాయి. ఈ పరిస్థితుల్లో ప్రపంచ కేంద్ర బ్యాంకులు కఠినమైన ద్రవ్య విధానాన్ని కొనసాగించే అవకాశముందని ఆర్థిక విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ప్రభావం కూడా బంగారం ధరల మార్పులకు కారణమవుతోంది.గత కొన్ని నెలలుగా బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఈ ఏడాది ప్రారంభంలో వెండి ధర కిలోకు రూ.4 లక్షల మార్కును కూడా దాటింది. బంగారం ధర కూడా తులానికి రూ.2 లక్షల వరకు వెళ్లి మళ్లీ యూటర్న్ తీసుకుంది.


## మెటాలో 16 వేల మంది ఉద్యోగులు ఇంటికి.

-ఏఐలో పెట్టుబడులే కారణమా..

సాఫ్ట్‌వేర్ రంగంపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఆంత్రోపిక్ వంటి స్టార్టప్‌ల దెబ్బకు పేరు మోసిన టెక్ కంపెనీలు కూడా వెనకడుగు వేస్తున్నాయి. ఏఐను అందిపుచ్చుకునే క్రమంలో ప్రముఖ కంపెనీలన్నీ అటు వైపు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. ఆ ప్రభావం ఉద్యోగులపై తీవ్రంగా పడుతోంది. ఇప్పటికే పలు అంతర్జాతీయ కంపెనీలు ఉద్యోగులను తగ్గించుకునే పని మొదలుపెట్టాయి. త్వరలో మెటా కూడా అదే బాటలో నడవబోతోందట ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృసంస్థ అయిన మెటా త్వరలో 16 వేల మంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమవుతోందట. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో మెటా భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోవాలని మెటా భావిస్తోందట. ఈ మేరకు సీనియర్ లీడర్లకు టాప్ అఫీషియల్స్ సమాచారం అందించినట్లు తెలుస్తోంది . మెటాలో ప్రస్తుతం 79 వేల మంది పని చేస్తున్నారు. వారిలో 20 శాతం మందిని మెటా తొలగించనుందట. అంటే దాదాపు 16 వేల మంది లేఆఫ్ ప్రమాదాన్ని ఎదుర్కోబోతున్నారన్నమాట. అయితే ఈ కథనాలపై మెటా నుంచి అధికారిక ప్రకటన ఇప్పటివరకు రాలేదు. కాగా, 2028 నాటికి ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్ల ఏర్పాటు కోసం 600 బిలియన్ డాలర్లను వెచ్చించాలని మెటా ప్రణాళికలు సిద్ధం చేసుకుంది.

# స్పోర్ట్స్

## వరల్డ్‌కప్‌లో చెత్త ఆటకు 16 లక్షల జరిమానా.. పాకిస్థాన్ బోర్డు రియాక్షన్ ఇదే..!



పొట్టి ప్రపంచకప్ సూపర్ 8 దశలోనే నిష్క్రమించిన పాకిస్తాన్ జట్టుపై స్వదేశంలో తీవ్ర విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. మెగా టోర్నీలో చెత్త ఆట కనబరిచినందుకు స్క్వాడ్‌లోని ఒక్కొక్కరికి రూ.16 లక్షల జరిమానా విధించారనే వార్తలు వైరలయ్యాయి. అయితే.. ఆ దేశ క్రికెట్ బోర్డు మాత్రం అదేం లేదని అంటోంది. పాక్ ఆటగాళ్లపై జరిమానాపై శనివారం స్పందించిన పీసీబీ అధికార ప్రతినిధి అమిర్ మిర్.. అవన్నీ కట్టుకథలే అని కొట్టిపారేశాడు.పదో సీజన్ పొట్టి ప్రపంచకప్‌లో పాకిస్థాన్ జట్టు చెత్త ఆటతో సెమీస్‌కు ముందే ఇంటిదారి పట్టింది. సల్మాన్ అఘా సారథ్యంలోని పాక్ చివరి సూపర్ 8 మ్యాచ్‌లో శ్రీలంకపై గెలిచినా గ్రూప్ ఏ నుంచి నిష్క్రమించింది. దాంతో.. పాక్ క్రికెటర్ల ఆటపై స్వదేశంలో ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. ఈ నేపథ్యంలో స్క్వాడ్‌లోని 15 మందిపై పాక్ బోర్డు కఠిన చర్యలు తీసుకుందని, ఒక్కొక్కరిపై రూ.16 లక్షల ఫైన్ వేసిందనే కథనాలు వచ్చాయి. కానీ, ఇవేవీ వాస్తవం కాదని ఆ దేశ బోర్డు ఒక ప్రకటన విడుదల చేసింది .పాక్ క్రికెటర్లపై జరిమానా విధించారనేది అవాస్తవం. ఇప్పటివరకూ ఒక్కరిపైనా ఫైన్ వేయలేదు. కానీ, ఆటగాళ్ల ప్రదర్శనపై పీసీబీ అసంతృప్తితో ఉంది. బాగా ఆడినప్పుడు వారికి ప్రోత్సాహకాలు అందించాం. ఇప్పుడు చెత్తగా ఆడినందుకు కూడా తగిన పర్యావసానాలు ఉంటాయి. అయితే.. మీడియాలో వస్తున్నట్టు ఎవరిపైనా ఫైన్ మాత్రం వేయలేదు' అని పీసీబీ అధికార ప్రతినిధి అమిర్ మిర్ మీడియాతో పేర్కొన్నాడు.

**భారత్ చేతిలో చిత్తుగా..**

పొట్టి ప్రపంచకప్‌లో లీగ్ దశలో భారత జట్టు చేతిలో చిత్తైన పాకిస్థాన్ సూపర్ 8కు చేరినా.. సెమీస్ గడప తొక్కలేదు. న్యూజిలాండ్‌తో సూపర్ 8 తొలి మ్యాచ్ వర్షార్పణం కావడం.. ఆపై ఇంగ్లండ్ చేతిలో ఓటమి పాక్ అవకాశాల్ని దెబ్బతీశాయి. చావోరేవో పోరులో శ్రీలంకపై భారీ స్కోర్ చేసినా టీమిండియా రన్ రేటును అధిగమించలేక సల్మాన్ అఘా సేన నిష్క్రమించింది.

## ఢిల్లీ క్యాపిటల్స్‌కు షాకిచ్చిన ఇంగ్లండ్ మాజీ కెప్టెన్..

మెంటర్‌గా రాజీనామా..!




పంతొమ్మిదో సీజన్ ఆరంభానికి ముందే ఢిల్లీ క్యాపిటల్స్ కు ఊహించని షాక్ తగిలింది. గత సీజన్‌లో ఢిల్లీ మెంటర్‌గా సేవలందించిన కెవిన్ పీటర్సన్(ఖవఱఅ శ్రీవ్ఱవతీంవఅ) బైబై చెప్పేశాడు. తాను ఢిల్లీ మెంటర్‌గా వైదొలుగుతున్నట్టు శనివారం వెల్లడించాడీ ఇంగ్లండ్ మాజీ కెప్టెన్. ఫ్రాంచైజీ ఆశించినట్టుగా తాను ఈసారి పూర్తి సమయం కేటాయించకపోవచ్చని ఈ నిర్ణయం తీసుకున్నట్టు పీటర్సన్ వెల్లడించాడు.ఐపీఎల్ షెడ్యూల్ ప్రకటనతో జోరు పెంచాలనుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ మెంటర్ కెవిన్ పీటర్సన్ సేవల్ని కోల్పోనుంది. ఈసారి పక్కా ప్లాన్‌తో కప్ కొట్టాలనుకున్న ఢిల్లీకి షాకిస్తూ అతడు బాధ్యతల నుంచి వైదొలిగాడు. అయితే.. మెంటర్‌గా ఉండడం కంటే కామెంటేటర్‌గా వ్యవహరించడమే మంచిదని భావిస్తున్నట్టు చెప్పాడీ వెటరన్. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడిలా.'ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో నేను ఢిల్లీ క్యాపిటల్స్ మెంటర్‌గా కొనసాగడం లేదు. మెంటర్‌గా పూర్తి బాధ్యతగా పని చేసేందుకు అవసరమైన సమయాన్ని నేను కేటాయించలేను. కొత్త సీజన్‌లో ఆటగాళ్లు మెరుగైన ప్రదర్శన చేయాలని కోరుకుంటున్నా. మెంటర్‌గా కొనసాగకున్నా.. నన్ను మీకు కామెంటరీ బాక్స్‌లో చూడొచ్చు. ప్రపంచంలోని టీ20 లీగ్స్‌లో ఐపీఎల్ ఉత్తమమైనది. సో.. మీ అందర్నీ త్వరలోనే చూసేందుకు నేను ఎదురుచూస్తున్నా' అని పీటర్సన్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు.ఐపీఎల్ 18వ సీజన్ ముందు మెంటర్‌గా ఢిల్లీ కోచింగ్ యూనిట్‌లో చేరిన పీటర్సన్.. ఏడాది కాలానికే బాధ్యతల నుంచి వైదొలిగాడు. 19వ సీజ తొలి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో ఢిల్లీ తలపడనుంది

## ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అయిదేళ్లు..

భావోద్వేగ పోస్టు పెట్టిన సూర్యకుమార్

**ముంబై:** అంతర్జాతీయ క్రికెట్‌లోకి సూర్యకుమార్ యాదవ్ అడుగుపెట్టి అయిదేళ్లు పూర్తి అయ్యింది. ఈ నేపథ్యంలో ఓ భావోద్వేగ పోస్టు పెట్టాడు టీమిండియా కెప్టెన్. తాజాగా ముగిసిన టీ20 వరల్డ్‌కప్‌కు భారత సారథిగా బాధ్యతలు నిర్వర్తించిన విషయం తెలిసిందే. కెప్టెన్‌గా వరల్డ్‌కప్‌ను అందుకున్న సూర్య తన పోస్టులో భారత జెర్సీని ధరించడం గొప్ప ఫీలింగ్‌గా భావిస్తున్నట్లు చెప్పాడు. ఆ అనుభవాన్ని మాటల్లో చెప్పలేనన్నాడు. తన ఎక్స్ అకౌంట్‌లో సూర్య ఓ వీడియోను షేర్ చేశాడు. అయిదేళ్ల క్రితం ఓ కల నిజమైందని, భారత జెర్సీని ధరించడం మాటల్లో వర్ణించలేనని, టీమిండియాకు ఎన్నో జ్ఞాపకాలు



కలిగించినట్లు తన వీడియో పోస్టులో తెలిపాడు.సూర్యకుమార్ 2021, మార్చి 14వ తేదీన అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంటరయ్యాడు. అప్పుడు అతని వయసు 30 ఏళ్ల 181 రోజులు. అహ్మదాబాద్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌తో అతను అరంగేట్రం చేశాడు. అయితే అదే వేదికపై సూర్య తాజాగా టీ20 వరల్డ్‌కప్‌ను అందుకున్నాడు. సూర్య తన టీ20 కెరీర్‌లో ఇప్పటి వరకు 113 మ్యాచ్‌లు ఆడి, వాటిల్లో 3272 రన్స్ చేశాడు. దీంట్లో నాలుగు సెంచరీలు, 25 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టీ20 ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు సాధించిన మూడవ బ్యాటర్‌గా నిలిచాడు. అతనికంటే ముందు రోహిత్ శర్మ (4231), విరాట్ కోహ్లీ(4188) ఉన్నారు. 2021 జూలై 18వ తేదీన వన్డేల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. కొలంబోలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో అతను వన్డే కెరీర్ ప్రారంభించాడు. ఆ తర్వాత 2023లో నాగపూర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో టెస్టు అరంగేట్రం చేశాడు. 2022లో ఐసీసీ మెన్స్ టీ20 క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు అందుకున్నాడు. తాజాగా ముగిసిన వరల్డ్‌కప్‌లో అతను 242 రన్స్ స్కోరు చేశాడు. బార్బడోస్‌లో టీ20 వరల్డ్‌కప్ గెలిచిన రోహిత్ జట్టులో సూర్య సభ్యుడిగా ఉన్నాడు.